క్లుప్తంగా

సంస్కృత భారతితో ఎన్ఎస్‌యూ ఎంవోయూ



తిరుపతి సిటీ: బెంగళూరులోని సంస్కృత భారతి, తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం(ఎన్ఎస్‌యూ) మధ్య సంస్కృత భాష ప్రచారం కోసం బుధవారం పరస్పర ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూ రిజిస్ట్రార్ రమాశ్రీ మాట్లాడుతూ సంస్కృత భాషను సామాన్యునికి చేరవేయడంలో బెంగళూరు సంస్కృత భారతి ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ ఒప్పందంతో సంస్కృతం విశ్వవ్యాప్తం చేయడంతో పాటు సామాన్య ప్రజలకు చేరవ అవుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల ద్వారా సంస్కృత భాషను జనభాషగా గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆమె సంస్కృత భారతి ఆచార్యులు జనార్ధన హెగ్డేకు ఎంవోయూ పత్రాలు అందజేశారు.

వ్యాకరణ శాస్త్రంపై జాతీయ సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న వీసీ కృష్ణమూర్తి

తిరుపతి సిటీ: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వ్యాకరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం చెలికాని అన్నారావు భవన్‌లో పరమ లఘు మంజూషా అనే అంశంపై రెండు వారాల జాతీయ సదస్సును వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంస్కృత విద్యార్థి, ఉపాధ్యాయులు వ్యాకరణంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాకరణంపై పట్టు లేకుంటే భాష స్వచ్ఛతను కోల్పోతుందన్నారు. సదస్సులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. బెంగళూరుకు చెందిన సంభావన సందేశ పత్రిక ఎడిటర్ జనార్ధన హెగ్డే, హెచ్‌వోడీ నిరంజన్ మిశ్రా, పంకజ్ కుమార్ వ్యాస్, రిటైర్డ్ ప్రొఫెసర్ సత్యనారాయణ మూర్తి, డీన్ టీవీ రాఘవాచార్యులు, యశస్వీ పాల్గొన్నారు

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

తిరుపతి(అలిపిరి): ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సెల్వరాజ్, చీఫ్ మేనేజర్లు రాజీవ్ మల్లిక్, షేక్ మీరా సాహెబ్, నరేష్ తెలిపారు. వారు బుధవారం స్థానిక గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో ఇండియన్ బ్యాంక్, కళాశాల ఐక్యూఏసీ సహకారంతో సిబ్బందికి ఫ్యాకల్టీ వెల్ఫేర్ స్ట్రాటజీస్‌పై అవగాహన కల్పించారు. వివిధ రకాల సేవింగ్స్ ఖాతాలు, లోన్లు, ప్లాన్ల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు ప్రొఫెసర్ సత్యనారాయణ, కోఆర్డినేటర్ పరమేశ్వర్ పాల్గొన్నారు.

మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

తిరుపతి కల్చరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మాదిగలకు తగిన సీట్లు కేటాయించి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఆయన బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్నా మాదిగ ఉపకులాలు అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 ఎస్సీ రిజర్వుడు ఎమ్మెల్యేలు, ఎంపీ స్థానాలు ఉన్నా మాదిగలకు అన్ని రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తున్నాయని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో మాదిగలను గుర్తించి సీట్లు కేటాయించాలని, ఆయా పార్టీలకే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. సమావేశంలో మాదిగ మహాజన సంఘం అధ్యక్షుడు సుధాకర్ బాబు, మాదిగ మహావీరుల సంఘం అధ్యక్షుడు చిరంజీవి, ఎంఆర్‌పీఎస్ నేతలు శంకర్, రాజేంద్ర, ఆది జాంబవ అరుంధతి ఫెడరేషన్ నేత గంగాధరం, ఎంఎస్పీ నేత అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మహారుద్రాభిషేకం

తిరుపతి కల్చరల్: లోక కల్యాణార్థం తిరుచానూరు రోడ్డులోని పద్మావతి కల్యాణ మండపం-2లో గురు, శుక్రవారాల్లో మహా రుద్రాభిషేక సహిత శ్రీదేవి పూజా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు బ్రహ్మశ్రీ సూర్యనారాయణమూర్తి తెలిపారు. ఇందులో భాగంగా తొలి రోజు మహా రుద్రాభిషేకం, శుక్రవారం కామాక్షి అమ్మవారి శ్రీసూక్త, దుర్గా సూక్తములతో అభిషేకం, పూజలు చేస్తామన్నారు. వేద పండితులతో చండీ పారాయణం, చండీ హోమం, రుద్ర, నక్షత్ర, నవగ్రహ, వాస్తు, లక్ష్మీ గణపతి హోమాలు, సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొనాలని కోరారు.

జగనన్నతోనే కార్మికులకు భద్రత



సమావేశంలో పాల్గొన్న పారిశుద్ధ్య, తెలుగు గంగ ప్రాజెక్టు కార్మికులు



మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

- పారిశుద్ధ్య కార్మికుల సేవలు అనిర్వచనీయం
- వైఎస్సార్ సీపీకి మద్దతు ఇవ్వండి
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి తుడా: జగనన్న ప్రభుత్వంలోనే పారిశుద్ధ్య కార్మికుల భద్రత వుంటుందని వైఎస్సార్ సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయ కర్త, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం తిరుపతిలోని ఒక ప్రయివేట్ కల్యాణ మండపంలో పారిశుద్ధ్య, తెలుగు గంగ ప్రాజెక్టు కార్మికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పారిశుద్ధ్య కార్మికులకు లభించిన గౌరవం, వేతనాల పెరుగుదల, అంతకుముందు ప్రభుత్వాల నిరంకుశ ధోరణిని గుర్తు చేశారు. తిరుపతికి స్వచ్ఛ కిరీటం సాధించడంలోనూ, క్లీన్ తిరుపతిగా తీర్చిదిద్దడంలోనూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు అనిర్వచనీయమన్నారు. రాత్రింబవళ్లు కార్మికులు పడుతున్న కష్టానికి వెలకట్టలేమన్నారు. భవిష్యత్‌లోనూ తిరుపతి క్లీన్ సిటీ కోసం రాజీలేని నిర్ణయాలు తీసుకుంటామన్నారు. పరిశుభ్రత కల్పించేందుకు కార్మికులు చేస్తున్న సేవలను తిరుపతి నగర వాసులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. 'మీసేవలను గుర్తించి కార్మికుల ఆరోగ్య, ఉద్యోగ, సామాజిక బాధ్యతకు పెద్ద పీట వేస్తాను. మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యనూ సహృదయంతో పరిష్కరిస్తాం' అని వివరించారు. భవిష్యత్‌లో మీకు, మీ కుటుంబాలకు మంచి జరగాలంటే జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ప్రభుత్వంలో మీకు మంచి జరిగిందో గుర్తు చేసుకోవాలన్నారు. అభివృద్ధి విషయంలో గతానికి, ప్రస్తుతానికి ఉన్న తేడాను పరిశీలించాలని కోరారు. ఎవరి వల్ల మంచి జరిగే వారికే మద్దతు ఇవ్వాలని సూచించారు. ఒకప్పుడు తిరుపతి నగరం ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉంది అని పరిశీలించి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. తిరుపతి మరింత అభివృద్ధి చెందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. జగనన్నను సీఎం చేసుకుంటేనే పేదలకు మంచి జరుగుతుందన్నారు. కార్మిక సంఘం నేత తులసేంద్ర, మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్కే బాబు, రామస్వామి వెంకటేశ్వర్లు, నాయకులు సందీప్, రాజగోపాల్ రెడ్డి, ప్రసాద్, అమరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16న కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి

తిరుపతి(అలిపిరి): నారాయణవనం కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 16న రథసప్తమిని ఘనంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. ఏటా మాఘ శుద్ధ సప్తమి సూర్యజయంతిని పురస్కరించుకుని టీటీడీ స్థానిక ఆలయాల్లో రథసప్తమి ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఆ రోజు ఉదయం భానుని తొలికిరణాల సూర్యప్రభ వాహనంలో కొలువైన స్వామివారి లలాటపలకం, నాభి, పాదకమలాలపై ప్రసరించే అద్భుత దృశ్యాన్ని తిలకించడానికి భక్తులు వేయికళ్లతో ఎదురుచూస్తుంటారని తెలిపారు. స్వామి, అమ్మవార్లు ఏడు ప్రధాన వాహనాలపై ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. ఉదయం 6.30 నుంచి 7.30 గంటల వరకు సూర్యప్రభ, ఉదయం 8 నుంచి 8.30 గంటల వరకు చిన్న శేష వాహనం, ఉదయం 9 నుంచి 9.30 గంటల వరకు పల్లకి ఉత్సవం, ఉదయం 10 నుంచి 10.30 గంటల వరకు కల్పవృక్ష, 11.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పెద్ద శేష వాహనాలు, మధ్యాహ్నం 12.30 నుంచి 1 గంట వరకు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు చంద్రప్రభ వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.



ఎన్నికలకు సిద్ధం

త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఆయా పార్టీలు ప్రచారం చేసేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నాయి. వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారానికి సిద్ధమైంది. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను తెలిపేలా ఆటోలపై ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటుచేసి ప్రజలకు వివరిస్తోంది.

–సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



ఈవీఎంల వినియోగంపై అవగాహన

ఈవీఎంల ద్వారా ఓటుహక్కు వినియోగంపై తిరుపతి మున్సిపల్ కార్యాలయ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి ఈవీఎంల వినియోగం గురించి తెలుసుకుంటున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

నారాయణస్వామిపై ఆరోపణలు తగదు



మాట్లాడుతున్న మర్రిపల్లికి చెందిన సోమశేఖర్

తిరుపతి కల్చరల్: ఆదరించి ఉపాధి కల్పించిన డెప్యూటీ సీఎం కె.నారాయణస్వామి ని ఆయన మాజీ పీఏ రమేష్ అసత్యపు ఆరోపణలు చేయడం తగదని ఎస్ఆర్ పురం మండలం మర్రిపల్లికి చెందిన ఎం.సోమశేఖర్, పాదిరి కుప్పానికి చెందిన పరంధామన్ తెలిపారు. ఆయన బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. రమేష్ పలుకుబడిని ఉపయోగించుకుని అతని తండ్రి దొరస్వామి లైబ్రేరియన్, షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని 2021లో తమ నుంచి రూ.9 లక్షలు తీసుకున్నారని తెలిపారు. ఎంతకూ ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో అనేకసార్లు అతన్ని నిలదీశామని పేర్కొన్నారు. అతను నకిలీ అపాయింట్‌మెంట్, ప్లేస్‌మెంట్ లెటర్లు ఇచ్చి మోసం చేశాడని వాపోయారు. పీఏ రమేష్ మోసాలను గ్రహించిన నారాయణస్వామి అతన్ని పీఏగా తొలగించినట్టు తెలిపారు. తమకు జరిగిన అన్యాయాన్ని డెప్యూటీ సీఎం నారాయణస్వామి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేసి విచారణ చేయించి వాస్తవాలను వెలికితీయించారని వివరించారు. డెప్యూటీ సీఎం చొరవతో తమకు రూ.8 లక్షలు తిరిగి వచ్చాయని, ఇంకా రూ.లక్ష రావాల్సి ఉందన్నారు. తనపై విచారణ చేయించారన్న అక్కసుతో డెప్యూటీ సీఎం నారాయణస్వామిపై రమేష్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని పేర్కొన్నారు. మర్రిపల్లికి చెందిన మహేష్, గురప్ప పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి



మాట్లాడుతున్న రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి

తిరుపతి కల్చరల్: అత్యంత తక్కువ సాగునీటి వసతి కలిగిన చిత్తూరు జిల్లాలో చెరువుల అభివృద్ధి, గాలేరు, నగరి, హంద్రీ–నీవా కాలువల నిర్మాణానికి రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికలో ప్రాధాన్యత ఇవ్వాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. యూత్ హాస్టల్‌లో బుధవారం రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలో చిత్తూరు జిల్లా, రాయలసీమ అభివృద్ధి విషయాన్ని చేర్చాలనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాయలసీమలో చెరువుల పరిరక్షణ, నిర్మాణం, వాటిని వాగులు, వంకలు, నదులు, కాలువలతో అనుసంధానం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. రాయలసీమకున్న నీటి హక్కుల్లో 40 శాతం నీటిని వినియోగించుకోని పరిస్థితిని సరిదిద్దడానికి బడ్జెట్ కేటాయింపుల్లో అగ్రస్థానం కల్పించాలన్నారు. గాలేరు, నగరి, హంద్రీ–నీవా, తెలుగు గంగ, వెలిగొండ ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేసి, నికర జలాలు కేటాయించాలి. హైకోర్టు, జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, కడప ఉక్కు కర్మాగారం, ఎయిమ్స్‌ను రాయలసీమలో ఏర్పాటు చేయాలి. వామపక్ష పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘం, ఆర్‌పీఐ, దళిత పోరాట సమితి, జానపద భజన కళాకారుల సంఘం తదతర సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఈఎస్ఐ అభివృద్ధిలో భాగస్వాములుకండి



ఈఎస్ఐ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

తిరుపతి తుడా: ఈఎస్ఐ ఆస్పత్రి అభివృద్ధి కోసం కమిటీ చిత్తశుద్ధితో పనిచేయాలని సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కోరారు. నూతనంగా ఏర్పాటైన అభివృద్ధి కమిటీ తొలి సమావేశం బుధవారం సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి అవసరమైన వైద్య సామగ్రి, రోగులకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. హౌస్ కీపింగ్ కార్మికులు, సెక్యూరిటీ గార్డుల సంఖ్యను పెంచాలని, వేతనాలు కూడా పెంచాలని తీర్మానించారు. ఆస్పత్రికి అవసరమైన మందులు, వైద్య పరికరాల కొనుగోలుకు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవడానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. సమావేశంలో ఆర్ఎంవో డాక్టర్ ప్రసాద్, డాక్టర్ రమేష్ కుమార్, లేబర్ ఆఫీసర్ రాజయ్య, సెక్రటరీ నారాయణప్ప, నర్సింగ్ సూపరింటెండెంట్ సి.అమ్ములు, యాజమాన్యాల తరపున బ్లిస్ హోటల్ జనరల్ మేనేజర్ రవిశంకర్ రెడ్డి, కార్మికుల తరపున సిటీ కేబుల్ నుంచి సీనియర్ పాత్రికేయుడు రామచంద్రారెడ్డి, ఈఎస్ఐ రీజనల్ బోర్డు మెంబర్ మోహన్, ఏఈఈ సభ్యులు జి.శ్రీనివాసులు, కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ మధుకాంత్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

నాట్యకారుడు శరత్‌చంద్రకు దుబాయికి ఆహ్వానం



తిరుపతి కల్చరల్: గ్లోబల్ విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో దుబాయిలోని గ్లోబల్ విలేజ్‌లో జరుగనున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భరత నాట్యాన్ని ప్రదర్శించాలని తిరుపతికి చెందిన కళాకారుడు డాక్టర్ పి.శరత్‌చంద్రకు ఆహ్వానం లభించింది. ఆయన బుధవారం చెన్నై నుంచి దుబాయి బయలుదేరారు. భారతీయ కళలను దేశదేశాల్లో ప్రదర్శిస్తూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రాచీన కళల విశిష్టతను చాటే అవకాశం రావడంపై శరత్ చంద్ర ఆనందం వ్యక్తం చేశారు. తనకు అవకాశం కల్పించిన గ్లోబల్ విలేజ్ కమిటీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోగ్య నియమాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న డాక్టర్ మురళీకృష్ణ, అర్చకులు

తిరుపతి(అలిపిరి): అర్చకులు ఆరోగ్య నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ పి.మురళీకృష్ణ తెలిపారు. టీటీడీ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు శ్రీ వేంకటేశ్వర ఉద్యోగుల శిక్షణ సంస్థ(శ్వేత) ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పునశ్చరణ తరగతులు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ పి.మురళీకృష్ణ 'మన ఆరోగ్యం మన చేతుల్లోనే' అనే అంశంపై మాట్లాడారు. మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగేందుకు యోగా ఉపకరిస్తుందన్నారు. అర్చకులు చేసే అనుష్టాన ప్రక్రియ ప్రాణాయామంలో ఒక భాగమని, మనసును లగ్నం చేసుకోవడానికి యోగా, సూర్య నమస్కారాలు దోహదం చేస్తాయని వివరించారు. తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు రామకృష్ణ దీక్షితులు వైఖానస ఆగమంలోని అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో టీటీడీ వైఖానస ఆగమ సలహాదారు పి.సీతారామాచార్యులు, టీటీడీ ఆలయాల వైఖానస అర్చకులు పాల్గొన్నారు.

అన్నమయ్య సంకీర్తనల విస్తృతికి వేటూరి విశేష కృషి



వేటూరి ప్రభాకర్‌శాస్త్రికి నివాళులర్పిస్తున్న శ్వేత డైరెక్టర్ భూమన్, టీటీడీ అధికారులు



వేటూరి ప్రభాకరశాస్త్రి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీసీ వెంకటేశ్వర్లు, తదితరులు

తిరుపతి కల్చరల్: తిరుమల శ్రీవారిపై అన్నమయ్య రచించిన సంకీర్తనలను వేటూరి ప్రభాకరశాస్త్రి అనువదించి విస్తృతంగా ప్రచారం చేశారని శ్వేత సంచాలకుడు భూమన్ తెలిపారు. వేటూరి ప్రభాకర్‌శాస్త్రి జయంతిని బుధవారం రాత్రి అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభాకర్‌శాస్త్రి కవిగా, రచయితగా, తాళపత్ర పరిశోధకుడిగా తెలుగు సాహితీరంగంలో తనదైన ముద్ర వేశారన్నారు. వేటూరి సాహిత్యాన్ని ప్రజలకు అందించేందుకు 2007లో టీటీడీ వేటూరి ప్రభాకర్‌శాస్త్రి వాఙ్మయ పీఠాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు ఆకెళ్ల విభీషణ శర్మ మాట్లాడుతూ ఆంధ్ర వాఙ్మయ విస్తృతికి వేటూరి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎస్వీయూ తెలుగు విశ్రాంత ఆచార్యులు సర్వోత్తమరావు, ఎస్వీయూ తెలుగు విశ్రాంతాచార్యులు ఆచార్య కట్టమంచి మహాలక్ష్మి, టీటీడీ ముఖ్య నిఘా, భద్రతాధికారి నరసింహ కిషోర్, టీటీడీ ప్రచురణల విభాగం ఉపసంపాదకుడు నరసింహాచార్య పాల్గొన్నారు.


వేటూరిని ఆదర్శంగా తీసుకోవాలి

తిరుపతి(అలిపిరి): కవిగా, రచయితగా, తాళపత్ర పరిశోధకుడిగా తెలుగు సాహితీరంగంలో తనదైన ముద్ర వేసిన వేటూరి ప్రభాకరశాస్త్రిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని శ్వేత డైరెక్టర్ భూమన సుబ్రమణ్యంరెడ్డి తెలిపారు. వేటూరి ప్రభాకరశాస్త్రి జయంతి సందర్భంగా వెంకటేశ్వర ప్రాచ్య కళాశాలలోని ప్రభాకరశాస్త్రి కాంస్య విగ్రహానికి పుష్పాంజలి సమర్పించారు. స్విమ్స్ డైరెక్టర్ ఆర్‌వి.కుమార్, సీపీఆర్వో టి.రవి, సీఏవో శేష శైలేంద్ర, డీఈవో భాస్కర్ రెడ్డి, అన్నమాచార్య ప్రాజెక్టుల సంచాలకులు విభీషణ శర్మ పాల్గొన్నారు.

వేటూరి ప్రభాకర శాస్త్రికి నివాళి

తిరుపతి సిటీ: తొలి తెలుగు పదాన్ని అమరావతి స్థూప శాసనంలో గుర్తించిన శాసన శోధకుడు, అన్నమాచార్యుల సంకీర్తనలను, చరిత్రను వెలికితీసిన ప్రముఖ పరిశోధకులు వేటూరి ప్రభాకరశాస్త్రి జయంతిని ఎస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సంచాలకులు పీసీ వెంకటేశర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ప్రిన్సిపాల్ కిరణ్ క్రాంత్ చౌదరి, రచయిత మౌని, రాజశేఖర్, వెంకటేశన్, విజయ్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్, సిద్ధయ్య, పరిశోధకులు, సంతోష్, నర్సిరెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

29 లోపు దుకాణాలకు లైసెన్స్‌లు తీసుకోండి



మాట్లాడుతున్న బాలునాయక్

తిరుపతి రూరల్: దుకాణాలు, వ్యాపార సంస్థల నిర్వాహకులు ఈ నెల 29వ తేదీ లోపు తప్పనిసరిగా లైసెన్స్‌లు తీసుకోవాలని కార్మిక శాఖ ఉప కమిషనర్ బాలునాయక్ తెలిపారు. ఆయన బుధవారం తిరుపతిలోని డీసీఎల్ కార్యాలయంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇతర వర్తక, వాణిజ్య సంఘాల ప్రతినిధులకు లైసెన్స్ విధానంపై అవగాహన కల్పించారు. మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయించుకోవచ్చని తెలిపారు. లైసెన్స్ లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు శ్రీమన్నారాయణ, రాజయ్య, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మోహన్‌రాజు, సత్యనారాయణ, మంజునాథ్, చక్రపాణి, దొరైరాజు, మలిశెట్టి, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

తిరుపతి రూరల్: చట్టాలపై మహిళలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సైకాలజీ ప్రొఫెసర్ వనమ్మ తెలిపారు. సీగొల్లపల్లిలో ని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం పోస్ యాక్ట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మహిళల హక్కులు, వారి సంరక్షణ తదితర విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు.

సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం జగనన్న



కార్యక్రమంలో మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం: అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం కేకేవీపురంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఆయనకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. మోహిత్‌రెడ్డి పర్యటన సందర్భంగా కేకేవీపురం, సొరకాయల పాలెం, నెన్నూరు, నడవలూరు, సీరామాపురం పంచాయతీల్లో పండుగ వాతావరణం నెలకొంది.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించారు. ఇందులో భాగంగా రావిళ్లవారిపల్లిలో రూ.7 లక్షలతో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంటు, దేశూరికండ్రిగలో రూ.8 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.7 లక్షలతో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్, కమ్మపల్లిలో రూ.14 లక్షలతో నిర్మించిన స్వయం సహాయక సంఘాల భవనం, పాతకందులవారిపల్లిలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.14 లక్షలతో నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘం భవనం, రూ.25 లక్షలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రం, నెన్నూరులో రూ.14 లక్షలతో మహిళా భవనం, రూ.16 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు.

పంచాయతీల్లో...

కేకేవీపురం పంచాయతీలో రూ.3.39 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా రూ. 15.49 కోట్ల సంక్షేమ నిధులను 3242 మందికి పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. వెంకట్రామాపురం పంచాయతీలో రూ.97 లక్షలతో, రావిళ్లవారిపల్లిలో రూ.1.83 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. నెన్నూరు పంచాయతీలో రూ.6.17 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రహదారుల ఆధునీకరణతో రవాణా వ్యవస్థ మెరుగుపడిందన్నారు. పాతకందులవారిపల్లిలో రూ.1.69 కోట్లు, గణేశ్వరపురంలో రూ.2.93 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా రూ.19.49 కోట్ల సంక్షేమ నిధులు ప్రజలకు పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. నడవలూరు పంచాయతీలో రూ.4.27 కోట్లు, కమ్మకండ్రిగలో రూ.2.61 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, రూ. 23.48 కోట్లను 4,974 మందికి అందజేసినట్టు వివరించారు. సీరామాపురం పంచాయతీలో రూ.10.11 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, అత్యధికంగా సీసీ రోడ్లకు నిధులు కేటాయించామన్నారు. రూ.23.04 కోట్లను లబ్ధిదారులకు అందజేసినట్టు తెలిపారు. ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నులి పురుగులను నివారిద్దాం


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో రమేష్‌బాబు

తిరుపతి రూరల్ : పిల్లల భవిష్యత్తు కోసం నులి పురుగులను నివారిద్దామని తిరుపతి రూరల్ ఎంపీడీవో రమేష్‌బాబు పిలుపునిచ్చారు. ఆయన బుధవారం తిరుపతి రూరల్ మండల వైద్యాధికారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని డీఎంహెచ్‌వో అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నిర్వహించాలన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దామినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ సీలిమ, డాక్టర్లు రాజేష్, ఉదయ్‌శ్రీ, ఈవోపీఆర్డీ గిరిధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దుష్యంత్ రెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై మహిళలకు అవగాహన అవసరం


సైకాలజీ ప్రొఫెసర్ వనమ్మను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ రాజశేఖర్

తిరుపతి రూరల్: చట్టాలపై మహిళలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, హక్కుల రక్షణకు చట్టాలు ఎంతగానో ఉపయోగపడతాయని సైకాలజీ ప్రొఫెసర్, వ్యక్తిత్వ వికాస నిపుణురాలు వనమ్మ తెలిపారు. తిరుపతి రూరల్ మండలం సీగొల్లపల్లిలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం పోస్ యాక్ట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళల హక్కులు, వారి సంరక్షణ తదితర విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జీవితం అనే యుద్ధంలో గెలవడానికి ధైర్యానికి మించిన ఆయుధం లేదన్నారు. మహిళలు ఆర్థిక సాధికారతను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ వనమ్మను కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఘనంగా సత్కరించారు.

29 లోపు దుకాణాలకు లైసెన్స్‌లు తీసుకోండి


మాట్లాడుతున్న కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ బాలునాయక్

తిరుపతి రూరల్ : దుకాణాలు, వ్యాపార సంస్థల నిర్వాహకులు ఈ నెల 29వ తేదీ లోపు తప్పనిసరిగా లైసెన్స్‌లు తీసుకోవాలని కార్మికశాఖ ఉప కమిషనర్ బాలునాయక్ తెలిపారు. ఆయన బుధవారం తిరుపతిలోని డీసీఎల్ కార్యాలయంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇతర వర్తక, వాణిజ్య సంఘాల ప్రతినిధులకు లైసెన్స్ విధానంపై అవగాహన కల్పించారు. మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల్లో సంబంధిత పత్రాలను సమర్పించి రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయించుకోవచ్చని తెలిపారు. లైసెన్స్ లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్మికశాఖాధికారులు శ్రీమన్నారాయణ, రాజయ్య, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మోహన్‌రాజు, సత్యనారాయణ, మంజునాథ్, చక్రపాణి, దొరైరాజు, మలిశెట్టి, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం జగనన్న


సమావేశానికి హాజరైన మహిళలు


చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న పార్టీ కార్యకర్తలు

- నాడు–నేడులో పాఠశాలలు, ఆస్పత్రులకు మహర్దశ
- తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- కేకేవీపురంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం
- రూ.1.36 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం

రామచంద్రాపురం: అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం కేకేవీపురంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఆయనకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగనే కావాలని ప్రజలు గొంతెత్తి చాటారు. ఈ క్రమంలోనే మోహిత్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. మోహిత్‌రెడ్డి పర్యటన సందర్భంగా కేకేవీపురం, సొరకాయలపాలెం, నెన్నూరు, నడవలూరు, సీరామాపురం పంచాయతీల్లో పండుగ వాతావరణం నెలకొంది.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించారు. ఇందులో భాగంగా రావిళ్లవారిపల్లిలో రూ.7 లక్షలతో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంటు, దేశూరికండ్రిగలో రూ.8 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.7 లక్షలతో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్, కమ్మపల్లిలో రూ.14 లక్షలతో నిర్మించిన స్వయం సహాయక సంఘాల భవనం, పాతకందులవారిపల్లిలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.14 లక్షలతో నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘం భవనం, రూ.25 లక్షలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రం, నెన్నూరులో రూ.14 లక్షలతో మహిళా భవనం, రూ.16 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించారు.

పంచాయతీల్లో...

కేకేవీపురం పంచాయతీలో రూ.3.39 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా రూ. 15.49 కోట్ల సంక్షేమ నిధులను 3242 మందికి పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు.


చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి పూలు చల్లి ఆహ్వానం పలుకుతున్న మహిళలు


చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న మహిళలు

వెంకట్రామాపురం పంచాయతీలో రూ.97 లక్షలతో, రావిళ్లవారిపల్లిలో రూ.1.83 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. నెన్నూరు పంచాయతీలో రూ.6.17 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రహదారుల ఆధునీకరణతో రవాణా వ్యవస్థ మెరుగుపడిందన్నారు. పాతకందులవారిపల్లిలో రూ.1.69 కోట్లు, గణేశ్వరపురంలో రూ.2.93 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా రూ.19.49 కోట్ల సంక్షేమ నిధులు ప్రజలకు పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. నడవలూరు పంచాయతీలో రూ.4.27 కోట్లు, కమ్మకండ్రిగలో రూ.2.61 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, రూ. 23.48 కోట్లను 4,974 మందికి అందజేసినట్టు వివరించారు. సీరామాపురం పంచాయతీలో రూ.10.11 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, అత్యధికంగా సీసీ రోడ్లకు నిధులు కేటాయించామన్నారు. రూ.23.04 కోట్లను లబ్ధిదారులకు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అంటే ప్రజలకు సేవ చేయడమే..

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అంటే రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సేవ చేయడమేనని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించి సేవలు చేస్తూ సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కరోనా కాలంలో ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవ చేశారని గుర్తుచేశారు. వరదల సమయంలో రాయలచెరువుకు గండి పడినప్పుడు రాత్రింబవళ్లు అక్కడే ఉండి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చెరువు కట్ట బలోపేతానికి చర్యలు తీసుకున్నారని వివరించారు. ప్రతి కుటుంబానికీ వ్యక్తిగతంగా సాయం చేస్తూ వారికి పెద్ద కొడుకుగా నిలుస్తున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


మహిళల స్వయం సహాయక సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రాష్ట్రంలో ప్రతి ఇంటా సంక్షేమం పండుగ

- జగనన్నకు మరోసారి పట్టం కడతామంటున్న జనం
- గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ఘన స్వాగతం


గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

తిరుపతి రూరల్/చంద్రగిరి: 'జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రంలోని ప్రతి ఇంటా సంక్షేమం పండుగ నెలకొంది.. కులం, మతం, ప్రాంతం, వర్గం పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రతి కుటుంబానికీ కనీసం 5 సంక్షేమ పథకాలకు తక్కువ లేకుండా అందించిన జగనన్నను మరోసారి గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నాం' అని గ్రామీణ ప్రాంతాల ప్రజలు స్పష్టం చేస్తున్నారు. చంద్రగిరి మండలం ఎ.రంగంపేట పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు బుధవారం కూడా కొనసాగింది. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో వందల కోట్లతో జరిగిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా వివరించారు. గ్రామానికి విచ్చేసిన హర్షిత్‌రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ గెలవాలనీ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. హర్షిత్‌రెడ్డి ప్రతి గడపకూ వెళ్లి వారు పొందిన సంక్షేమ పథకాల జాబితా అందజేశారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ జన సంక్షేమ సారథి జగనన్నకు ప్రజలు మరోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

అగ్నిప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

పాకాల : అగ్నిప్రమాదంలో గాయపడిన వ్యక్తి తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. దామలచెరువు పంచాయతీ కేశవ దళితవాడలో జనవరి 31వ తేదీ రాత్రి సుమారు 2 గంటల ప్రాంతంలో గుండెకాయల జ్యోతిప్రసాద్, గుండెకాయల పార్వతి దంపతులతోపాటు వారి సమీప బంధువు చింతమాకుల మహేష్ నిద్రిస్తుండగా ఇంటిలో మంటలు చెలరేగాయి. ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని చుట్టుపక్కల వారు 108లో తిరుపతి రుయాకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఫిబ్రవరి 3వ తేదీన మహేష్(21), 4వ తేదీన పార్వతి(50) మృతిచెందారు.


చింతమాకుల మహేష్, గుండెకాయల పార్వతి, జ్యోతిప్రసాద్ (ఫైల్)

ఈ క్రమంలో బుధవారం జ్యోతిప్రసాద్(58) మృతి చెందాడు. తమ ఇంటికి గుర్తుతెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టడంతోనే కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముగ్గురూ మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడి


మామిడిలో సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న సునీల్

తిరుపతి రూరల్ : సకాలంలో సస్యరక్షణ చర్యలు తీసుకుంటే మామిడిలో అధిక దిగుబడి సాధించవచ్చని మండల ఉద్యానశాఖాధికారి సునీల్ తెలిపారు. ఆయన బుధవారం దుర్గసముద్రం పంచాయతీలో మామిడి తోటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గతేడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో వర్షాలు అధికంగా కురవడం వల్ల మామిడి పూతలు ఆలస్యంగా జనవరిలో మొదలయ్యాయన్నారు. ఎక్కువ శాతం తోటల్లో ఇంకా పూత రాలేదన్నారు. ప్రస్తుతం తేనెమంచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, దీనికి బుప్రోఫిజిన్ 20 శాతం, ఎసిఫేట్ 50 శాతం మందు గ్రామును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం రైతులకు పురుగు మందుల వాడకం, చీడపీడల గుర్తింపు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దుర్గసముద్రం రైతు భరోసా కేంద్రం అధికారిణి అయిషా, రైతులు ప్రహ్లాదరెడ్డి, కృష్ణారెడ్డి, చెంగారెడ్డి, దివాకర్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట

- అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం పంపిణీ
- పాఠశాలలకు వచ్చే పిల్లలకు నాణ్యమైన ఆహార పదార్థాలు


సంపూర్ణ పోషణ కిట్లతో గర్భిణులు, బాలింతలు (ఫైల్)


సంపూర్ణ పోషణ కిట్టు అందజేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి (ఫైల్)

భాకరాపేట: ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోంది. ఇందులో భాగంగా వారికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తోంది. అలాగే బాలింతలు, 7 నెలల నుంచి 3 ఏళ్లలోపు పిల్లలు, స్కూల్‌కు వచ్చే పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తోంది. పిల్లలకు విద్యతోపాటు ఆటపాటలు ఆడిస్తూ వారి మానసిక పరిపక్వతకు కృషి చేస్తోంది. చంటి పిల్లలను ఆకర్షించేలా అంగన్‌వాడీ కేంద్రాల్లో బొమ్మలు ఏర్పాటుచేసింది. వారు ఇబ్బంది పడకుండా వసతులు కల్పించింది. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద గర్భిణులు, బాలింతలకు 2 కేజీల రాగి పిండి, కేజీ అటుకులు, 250 గ్రాముల చిక్కీలు, 200 గ్రాముల బెల్లం, 250 గ్రాముల కర్జూరం, 1/2 లీటరు నూనె, 25 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలు, కేజీ కందిపప్పు ఇస్తోంది. అలాగే 7 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం, 25 కోడిగుడ్లు, రెండున్నర లీటర్ల పాలు అందిస్తోంది. పాఠశాలకు వచ్చే పిల్లలకు ప్రతిరోజూ నాణ్యమైన ఆహార పదార్థాలను పెడుతోంది. రోజూ కోడి గుడ్డు, 100 మిల్లీలీటర్ల పాలు, మధ్యాహ్న భోజనం (సోమవారం దోసకాయ పప్పు, మంగళవారం పులిహోర, బుధవారం ఆకుకూర పప్పు, గురువారం కూరగాయలతో సాంబారు, శుక్రవారం బీర కాయపప్పు, శనివారం వెజిటబుల్ రైస్) అందజేస్తోంది. గర్భిణులు సకాలంలో వైద్యం చేయించుకునేలా అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాజెక్టు : చంద్రగిరి
మండలాలు: చంద్రగిరి, తిరుపతి రూరల్, రామచంద్రాపురం, పాకాల, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం
మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు: 334
మొయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు: 235
మినీ అంగన్‌వాడీ కేంద్రాలు: 99
అంగన్‌వాడీ వర్కర్లు : 232 మంది
అంగన్‌వాడీ హెల్పర్లు : 232 మంది
మినీ అంగన్‌వాడీ వర్కర్లు : 98 మంది
గర్భిణులు : 1,881 మంది
బాలింతలు : 1,632 మంది
7 నెలల నుంచి 3 ఏళ్లలోపు పిల్లలు : 9,235 మంది
3 నుంచి 6 ఏళ్లలోపు వారు : 3,825





అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనం చేస్తున్న పిల్లలు, పౌష్టికాహారం తీసుకుంటున్న గర్భిణులు, మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ వర్కర్, అంగన్‌వాడీ కేంద్రంలో పాలు తాగుతున్నచంటి పిల్లలు (ఫైల్)